
# తాత - మనవడు - అమ్మమ్మ - హనీమూన్

కథ

పి.వి.బి. శ్రీరామమూర్తి

"ఒరే కళ్యాణం!
మీ తాతా నేనూ
హనీమూన్ కెళ్తున్నాంరా!
నువ్వూ మాతో రావాలి!"
అన్న వాళ్ళమ్మమ్మ మాటలు
వినగానే, టిఫిన్ చేస్తోన్న కళ్యాణ్
నోట్లోంచి టిఫిన్ పిచికారీ
చిమ్మినట్లు గదంతా ఎగిరి తెగ
పొలమారిపోయాడు.
"వెధవ!ఏమయిందిరా?
అంత నవ్వెందుకొచ్చిందీ
-నవ్వే తెలీని నీకూ!"
అని మాడుమీద అరచేత్తో
మొత్తి మంచినీళ్ళ గ్లాసిచ్చింది
నీళ్ళు తాగమని.
నీళ్ళు తాగేడేకాని
దగ్గు తగ్గలేదు. కళ్ళంట నీళ్ళు,
ముక్కులోంచి నీళ్ళు!
"ఏమయిందిరా? ఎందుకంత
నవ్వొచ్చిందీ? మీ అమ్మమ్మ
తప్పు పలికిందా?"
అన్నాడు తాతయ్య.
"థా...తా.... అమ్మమ్మతో
ఇప్పుడు హ....హ...
హనీమూన్‌కెళ్తారా?"
"అవున్రా! హనీమూన్‌కే"
అమ్మమ్మ రెట్టించింది.
"హమ్మ...మ్మా!
మీరెళ్ళాల్సిందాన్ని
హ..నీ..మూన్ అనరు.
తీర్థయాత్రలంటారు"





ఏంట్రాని నేను నవ్వితే, నువ్వేమన్నావ్ ఉదయం నుండీ కలుసుకోపోతే అలా అనొచ్చని. మేమూ అంతే అప్పుడు అంటే పెళ్ళయిన తరవాత వెళ్ళలేదు. వెళ్ళలేదేంటి? మాకసలు తెలియనే తెలీదు. ఆ తరువాత బరువు, బాధ్యతలు. కుటుంబ పరిస్థితులు పురుళ్ళూ-పిల్లలు... ఇస్కూలు చదువులూ... ఇహ తీరుబాటేదీ... ఇహ ఎక్కడికైనా వెళ్లాలంటే ముసలి తల్లీ తండ్రీ ఇంతలో నువ్వూ. మరిహా...మాకు తీరుబాటేదీ? అందుకే ఇప్పుడెళ్దాం సరదాగా హనీమూన్‌కి అంటోంది మీ అమ్మమ్మా. సరే,

"అబ్బ నీకు మొదట్నించీ ఇది పోలేదే. ఉన్నమాటంటే ఉడుక్కుంటావ్ ఒరే నాన్నా! అదిరా సంగతి! అందుకని మీ అమ్మమ్మ చెప్పింది ఒప్పే. హనీమూన్‌కే మళ్ళీ తీర్థయాత్రలకని కాశీనో తిరపతో అన్నాదనుకో నా గుండు గీయించేస్తుంది!"

"ఎంత కాదన్నా నీకు గుండుగీయాలంటే ఆ మంగలికి గంట టైంపడుతుంది కదూ! వెన్నెట్లో బండరాతిలా ఎంత తళతళలాడిపోతుందో చూడు ఆ గుండు!" అంది పరశురామయ్య బట్టతలను తడుముతూ.

## బాలీవుడ్‌కే పరిమితమా?


తెలుగు, తమిళ చిత్రాల్లో నటించి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న అసిన్ ఇప్పుడు బాలీవుడ్‌లో స్థానం పదిలపరుచుకుంటోంది. సూపర్‌హిట్ చిత్రం 'గజిని' రీమేక్‌లో ఇప్పుడామె బాలీవుడ్‌లో మెరుపులు మెరిపించనుంది. చక్కని హావభావాలు, అంకితభావం ఆమెకి పెట్టని ఆభరణాలు. తన అద్భుత నటనతో అమీర్‌ఖాన్ వంటి అగ్ర నటుల కితాబులందుకున్న అసిన్ ఇప్పుడు బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా షూటింగ్స్‌లోనూ చెదరని చిరునవ్వుతో ఎంతోమంది బాలీవుడ్ ప్రముఖుల్ని ఆకర్షిస్తోంది. ముందు ముందు ఆమె మరిన్ని బాలీవుడ్ చిత్రాల్లో ఛాన్స్‌లు కొట్టేసి అక్కడే సెటిల్ అయిపోయినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఇదిలా ఉంటే గజిని దర్శకుడు మురుగదాస్ 'ఇక ఆమె దక్షిణాది చిత్రాల్లో నటించడం అనుమానమే. గజిని రీమేక్ చిత్రం విడుదలయితే ఆమె తెలుగు, తమిళ చిత్రాల్లో నటించడానికి అవకాశమే ఉండకపోవచ్చు' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

"ఓరి సన్నాసీ! తీర్థయాత్రలంటే ఏ కాశీనో, గయా, ప్రయాగో కదా! మేమెళ్ళేది విశాఖపట్నం. పార్కులూ, బీచ్‌లూ.. లేదా... ఊటీ...అలాటివి" అంది. తానన్న మాటలు కరెక్టేనని అమ్మమ్మ.

ఆశ్చర్యపోయాడు కళ్యాణ్ "అంటే హనీమూనంటే నీకర్థం తెల్సా అమ్మమ్మా! కొత్తగా పెళ్లయినవాళ్ళు పెళ్ళయిన వెంటనే సరదాగా తిరిగొచ్చేది. ఈ వయసులో మీరెళ్ళేదాన్ని హనీమూన్ అనరు" అన్నాడు వివరణగా.

"ఒరే కళ్యాణం! నిన్న రాత్రి నీ ఫ్రెండు వచ్చి 'గుడ్ మానింగ్' అన్నాడా... రాత్రి 'గుడ్ మానింగ్' ముసిల్ది యవ్వనంలో ఉండగా మల్లెపువ్వులు కొనిమ్మన్నా కొనివ్వలేకపోయాను ఇప్పుడైనా తీరుద్దామని. ఒకవేళ దాని కోరిక తీరకుండా అది గుటుక్కు మనేసిందనుకో, కోరిక తీరకుండా...అదే బ్రహ్మ రాక్షసిగానో మళ్ళీ జన్మలో నా పీక కొరికేస్తుంది" అన్నాడు తాత పరశురామయ్య.

"ఏవయ్యోయ్! మల్లెపూలు కూడా కొనివ్వలేదన్నావ్. నీ చవటతనం ఇన్నాళ్ళకైనా ఒప్పుకున్నావ్ సంతోషం! నన్ను బ్రహ్మ రాక్షసి దిమ్మ రాక్షసి గట్రా అన్నావనుకో నేనూరుకోను" అంది మహంకాళిలా రాములమ్మ.




"సరే అలాగనకే! తలచుట్టూ ఆ మాత్రం మిగిలున్నాయికదా, ఈ మీసం ఇదైనా ఇవ్వాలి!" అన్నాడు మీసం మెలేస్తూ.

"ఒరే కళ్యాణం రేపే మనం బయలుదేరుతున్నాం" అంది అమ్మమ్మ రాములమ్మ.

"అది కాదమ్మమ్మా. నాకు బోల్డు వర్కుంది. నాక్కుదర్దు"

"అయితే మేమెళ్తాం"

"మీరెళ్తే.. మీరెళ్ళలేరు... ఈ వయసులో మీరెళ్తే.." నసిగాడు.

"అందుకే బుద్ధిగా మా మాట విను" కళ్యాణ్ ఎంత చెప్పినా వినకుండా ప్రయాణ సన్నాహాలు మొదలెట్టింది.

"ఏంటే అమ్మమ్మా... ఈ మూటలన్నీ ఏంటి? బారిష్టర్ పార్వతీశంలా"

"ఒరే మీ తాత, ఏది లేకపోయినా తట్టుకోలేడు అందర్లోనూ ఒంటికాలిమీద లేస్తాడు. అక్కడ నాక్కోపం వచ్చిందనుకో. నేను చీపురే పట్టుకుంటానో, కర్రే పట్టుకుంటానో నాకు తెలీదు. అలా అంటాడు గానీ ఆకలికి తట్టుకోలేడురా ఆయన! ఏ గడ్డిపడితే ఆ గడ్డి తినేసాడనుకో. ఒహదారికోటి, ఏదయినా వంటికొస్తే నే చస్తాను. చిన్న పిల్లల్లా మెడపట్టుకుని వేళ్ళాడతాడు" అంది మగని వేపు చూసి.

"నన్నంటుందిగానీ... దానికావకాయ, అప్పడం లేకపోతే ముద్ద దిగదు. రాత్రి కందిగుండ... అందులోకి ఉల్లిపాయ కొరుక్కోపోతే ఇవడదు. ఆ నోరు ఉప్పుకంపుకొడుతుంది. వద్దే అంటే వినదాయె!"

అన్నాడు ముక్కు చిట్లిస్తూ.

"అదికాదురా నాన్నా! మీ తాత ఏకదంతుడాయె. నేనుల్లిపాయ కొరికితే కుళ్ళు!" అంది.

"అయినా ఆ పొడుమ్ముక్కుకి వాసనొహటా? అబ్బ. ఇంతకాలం ఆ కంపుముక్కుతో ఎలావేగానో. రొంబరోత!" అంది ముక్కు మూసుకుంటూ.

* * *

ఒక సింగిల్ గేస్ పొయ్యి, ఓ చిన్న కుక్కరూ, ఒక వంద విస్తరాకుల కట్ట, చిన్న జాడీతో ఆవకాయ.. ఇంకా మరికొన్ని పప్పుదినుసులూ రెండు మూటల్లోకి కట్టి బయలుదేరారు. ముగ్గురూ మూడు సూట్‌కేసులూ, ఒక్కొక్క బేగూ. రెండు బిగ్ షాపర్లూ... అందులో ఫ్లాస్కు...వాటర్ బాటిల్సూ!

ఏదో వాళ్ళ బాధ వాళ్ళుపడతారని, వాళ్ళకెదురు చెప్పకుండా వాళ్ళననుసరించాడు కళ్యాణ్. కళ్యాణ్‌కు జ్ఞానం తెలీని రోజుల్లో రోడ్డు యాక్సిడెంట్‌లో అతని తల్లీ, తండ్రీ చనిపోతే. ఆలోటు లేకుండా కంటికి రెప్పలాగా చూసుకొని పెంచారు. కళ్యాణ్‌కు వాళ్ళు కనిపెంచిన దైవాలు! అందుకే రోజూ వాళ్ళు పడుకొనే ముందు తన చదువంతా అయిపోయాక వాళ్ళొద్దని వారిస్తున్నా వినకుండా వాళ్ళ కాళ్ళొత్తటం కళ్యాణ్ దినచర్య. పుస్తకాల్లో మునిగి తిండి సంగతే మరచే కళ్యాణ్‌కి అన్నం కలిపి ముద్దలు పెట్టి వాళ్ళ అమ్మమ్మ తినిపిస్తూంది. తాతయ్య పిట్టకథలు చెప్పటమో, అమ్మమ్మని ఉడికించే కబుర్లో చెప్తుంటే అమ్మమ్మ అంతే స్పోర్టివ్‌గా తీసుకొని జోక్ లేస్తుంటుంది. ఆ దృశ్యాన్ని చూసి మురిసిపోతుంటాడు కళ్యాణ్.

"ఒరే, కళ్యాణ్! మీ తాత ఎనభయ్యోపడిలోకి వచ్చేసాడు. ఎప్పుడు హరీమంటారో... వేగిరం ఓ పిల్ల మెళ్ళో మూడు ముళ్ళూ వేసేస్తే ఆయన ఏ రాత్రో నిద్ర నుండి లేవకపోయినా మరిబ్బంది ఉండదు. లేపోతే దయ్యమై నన్ను తింటాడ్రా. బతికినన్నాళ్లు ఎలానూ పిప్పి చేసుకుని తిన్నాడు. ఇంకా చచ్చికూడా సాధిస్తే నేను సహించలేను" అని అమ్మమ్మ రావుడమ్మ అంటే-

"చూడ్రా! అనసూయా, అరుంధతిని చంపి పుట్టిన పతివ్రత! ఎవత్తన్నా...మొగుడు కళ్ళముందు 'పునిస్త్రీ'గా పోవాలనుకుంటుంది" అని ఆయనంటే-

"ఒరే మీ తాత ఘటికుడోరేయ్.. ఇతగాడికి రెండో ఇల్లు పెడదామని గొప్ప కోరికగా ఉంది. నేను ముందు ఛస్తే కాటికెళ్ళేముందేనా ఆ కోరిక తీర్చేసుకుందామని ఆశ! ఆ.. నా దగ్గరా పప్పులుడకవ్!"

"నీ యమ్మకడుపు చల్లగానూ! నా పళ్ళన్నీ ఊడగొట్టి నన్ను ఉడికించటానికి ఒక్క పన్ను మిగిల్చావ్. ఆదిభట్ల నారాయణదాసు లాటి ఒత్తు జుట్టును... నీక్కోపమొచ్చినప్పుడల్లా పీకి...పీకి చెరువుచుట్టూ గట్టులాగా ఆ రెండెంట్రుకలూ మిగిల్చావ్. రెండో ఇల్లు పెట్టే ధైర్యం కూడానా"

"అంటే మనసులో ఉందన్నమాట!"

ఇలా సాగే వాళ్ళ సంభాషణ వాళ్ళ అనురాగం కళ్యాణ్ కెంతో ముచ్చటనిపిస్తుంది. తాను పెళ్లి చేసుకుంటే పెళ్ళాం వీళ్ళనెక్కడ సరిగా చూడదోననీ కళ్యాణ్ భయమంతా! అందుకే వాళ్ళనొదిలి క్షణం కూడా ఉండలేడు.

ట్రైన్ రద్దీగా ఉంది. రిజర్వేషన్ కోచ్ వెతుక్కుంటూ వెళ్లి బెర్త్‌లలో కూచున్నారు. అరగంటలో అందర్నీ పరిచయం చేసేసుకున్నారు.

"ఎక్కడికండీ, మామ్మగారూ!" అందో పిల్ల.

"హనీమూన్ కెళ్తున్నామమ్మా" సామాను సర్దుకుంటూ అంది.

అంతే కంపార్ట్‌మెంట్ అంతా గలగలమంది నవ్వులతో.

"ఏమర్రా, ఎందుకు నవ్వుతున్నారు?"

వాళ్ళు కడుపులు పుళ్ళయేలా నవ్వుకుని నవ్వాపి "మీరు కొత్త దంపతులా?" అన్నారు.

"ఓసి వాజమ్మల్లారా! దాంపత్యంలో మధురిమలు ఉండాలేగానీ చచ్చేవరకూ హనీమూన్‌లకెళ్ళొచ్చు. అదిగో ఈయనే మా ఆయన. ఇప్పటికీ బజారుకెళ్ళి మల్లెపూలో సంపెంగపూలో తేకుండా వట్టిచేతుల్తో రాడు" అంటుండగానే దూరం నుండి తాతయ్య మూడయిస్ కప్పులతో వచ్చి "ఏమేపిల్లా! ఇదిగో కళ్యాణ్‌కోటిచ్చీ" అంటుండగానే.

"తక్కినరెండూ నాకేనా?"

"నాకేస్తావు, నాకేస్తావు. ఎందుకు నాకెయ్యవూ? పీకపిసికేస్తా" అని "ఒహటే నాకూ!" అన్నాడు.

ఆ పిల్ల వీళ్ళ మాటలు విని ఆశ్చర్యపోతూ నిలబడింది.

"కూర్చోమ్మా! మావాడే మనవడు. సి. ఏ. చేసాడు. ఇంకా ఏమో చేస్తానంటున్నాడు అలా కూర్చో" అంది.

ఆ అమ్మాయి సంతోషించింది.

"పర్వాలేదమ్మా నా పక్కన కూర్చున్నా, వాడి పక్కన కూర్చున్నా ఒహటే. నువ్వాడపిల్లవనే స్పృహే వాడికుండదు" అంది మనవణ్ణి దెప్పి పొడుస్తున్నట్టు. పొగుడుతున్నట్టూ!

దూరంగా ఉన్న ఓ ఇద్దరు కుర్రాళ్ళు "పాయింట్ ఫైవా?" అన్నాడు మెల్లగా. కళ్యాణ్‌కి కోపం వచ్చి వాళ్ళ వేపు తీక్షణంగా చూసాడు. ఆ అమ్మాయి ముసి, ముసిగా నవ్వింది. సర్దుకొని కూర్చుంది. "అబ్బ ఎంత ముచ్చటగా ఉన్నారో మీ ఇద్దరూ"

"నువ్వెంత ముచ్చటపడినా, వాడికా భావన రావాలిగా!" అన్నాడు పరశురామయ్య మనవడికి వినిపించీ వినిపించనట్లు.

"ఏరా, ఇందాకా ఆ గుంటలేమంటారు?"

"ఏమంటారు? అమ్మమ్మా ఆ మాటలు పట్టించుకోకు!"

* * *

లవర్స్ పార్క్ అందమైన జంటలతో కళకళలాడి పోతోంది. ఎంత వద్దన్నా అక్కడకి వెళ్లాలని పట్టుపట్టారు. "అమ్మమ్మ! అక్కడ ప్రేమ జంటలు పిచ్చిపిచ్చిగా కనిపిస్తారు. వాటిని మీరు చూళ్ళేరు. ఇంకెక్కడికయినా వెళదాం!" అన్నాడు కళ్యాణ్. ఎంత చెప్పినా వాళ్ళు విన్లేదు. ఆ పార్కులో ప్రియుని ఒడిలో, ప్రియురాలూ- ప్రియురాలి ఒడిలో ప్రియుడు తలలు పెట్టుకొని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఒక కొబ్బరిబోండాం ఇద్దరు కలిపి తాగుతున్నారు. ఒక మొక్కజొన్నపొత్తు ఇద్దరూ కలిపి తింటున్నారు. "ఒరే కళ్యాణ్ రెండు బోండాలు పట్టుకొస్తావ్?" అన్నాడు పరశురామయ్య. కళ్యాణ్ వెళ్ళొచ్చేసరికి అమ్మమ్మ ఒడిలో తాతయ్య తలపెట్టుకుని కబుర్లు చెపుతున్నాడు. అమ్మమ్మ ఐస్ తాను తింటూ, తాత నోటికందిస్తోంటే- అందరూ వింతగా చూస్తున్నారు. కొందరు విరగబడి నవ్వుతున్నారు. కళ్యాణ్ కొబ్బరి బోండాలు పట్టుకుని వచ్చాడు.


"ఇవిగో తాతయ్య! బోండాలు"

"నువ్వొకటి తాగు. ఒహటి మాకు చాలు"

"ఒకటెలా తాగుతారు"

"షేర్ చేసుకుంటాం మేమిద్దరం. అద్గో అక్కడ వాళ్ళు చూడు ఎలా ముచ్చటగా తాగుతున్నారో" అని చెరో స్ట్రా కొబ్బరి బోండాంలో పెట్టి తాగడం మొదలెట్టారు.

అందరూ వాళ్ళను చూస్తుంటే కళ్యాణ్‌కి కోపంగానీ



అసహ్యంకానీ కలగలేదు. ముచ్చటేసింది. 'భార్యాభర్తలంటే ఇలాగుండాలి' అనిపించింది.

వాళ్ళు కొబ్బరిబోండాం తాగుతుండగా చుట్టూ కుర్రాళ్ళగుంపు చేరారు. ''తాతగారూ! లవర్స్ పార్కు కొచ్చారేంటి?'' అడిగారు.

''ఒరే అబ్బాయిలూ, 'లవ్' అంటే ఏంట్రా?''

''ప్రేమ. అంటే ఇరువురి మనసులు ఒకటేకావటం''

''అయితే మీ జంటల మనసులొకటయినాయా?''

''అంతే కదా!'' అక్కడున్నవాళ్ళు వాళ్ళ పక్కనున్న అమ్మాయి మీద వాలడమో, చేతుల్లో చేతులు పెట్టి దగ్గరకి తీసుకోవటమో, భుజాలచుట్టూ చేతులేసుకుని దగ్గరకు తీసుకోవటమో చేసి, బుగ్గల మీద ముద్దులు పెట్టడం చూసి, కళ్యాణ్ సిగ్గుతో తలదించుకొన్నాడు.

ఎప్పుడూ లేనిది అతనికి 'మంజుల' గుర్తు కొచ్చింది. మంజులకి తనంటే పిచ్చి. ఎన్ని సంబంధాలో తనకోసం తిప్పికొట్టింది. ''వాడు పెళ్ళిచేసుకోడే. వాణ్ణి నమ్ముకుంటే- నీకీ జన్మకు పెళ్ళయినట్టే'' అని వాళ్ళమ్మా నాన్న ఎంత చెప్పినా ''నేను పెళ్ళి చేసుకోకుండానైనా ఉండిపోతానుగానీ – కళ్యాణ్‌ని తప్ప ఇంకొకరికి నా మనసులో చోటులేదు'' అని ఖరాఖండీగా చెప్పినట్లు అతనికి తెల్సు. తాతయ్యకీ, అమ్మమ్మకీ మంజులని తనకిచ్చి చెయ్యటం ఇష్టమే! ఎన్నిసార్లో తాతయ్యా, అమ్మమ్మా ఈ ప్రస్తావన తెచ్చినా కళ్యాణ్ ఊకొట్టలేదు. మంజుల సంప్రదాయమైనదే!

కళ్యాణ్‌కీ పరిస్థితులు చూస్తుంటే తన ఒంటరితనం గుర్తుకొచ్చింది. ఇప్పుడు మంజుల ఉంటే అల్లరి చేయాలనిపించింది.

''ఒరే అబ్బాయిలూ! మీది ప్రేమకాదర్రా. ఆకర్షణ. మీమీ ఆకర్షణలు తగ్గితే కొట్టుకు ఛస్తారు. మేం జీవితాన్ని పూర్తిగా అర్థం చేసుకొని కష్టసుఖాల్లో ఒకరికొకరం తోడు నీడలుగా బ్రతుకుతున్నాం. మాకిప్పటికి తీరిక కుదిరింది. అందుకే 'హనీమూన్' కొచ్చాం. మా వాడు సి. ఏ. అయినా వాడి మనసులో ఇప్పటికీ అమ్మాయి చోటు చేసుకోలేకపోయింది'' అన్నారు.

''అయితే తాతగారూ! మీ మనవణ్ణి ఓసారి డాక్టరుగారికి చూపెట్టండి'' అన్నారు వాళ్ళు వ్యంగ్యంగా.

''నోర్మూసుకుని వెళ్ళండి'' అంది రాములమ్మ. ''వీణ్ణి చూసి బుద్ధి తెచ్చుకోండి'' అంది. వాళ్ళు కేరింతలతో వెళ్ళిపోయారు.

అంతవరకూ హుషారుగా ఉన్న అమ్మమ్మా తాతయ్యలు మౌనంగా ఉండిపోయారు.

''ఏమేవ్! కొంచెం తాంబూలం ఇస్తావ్?''

''కాస్త ఎంగిలి పడండి. నాన్నా! ఆ హాట్ పాక్ ఇలాతే. మీ తాతకి 'ముద్దవంకాయ' ఇష్టమని చేసాను. మళ్ళా ఆలస్యమైతే ఆకలి చచ్చిందంటాడు'' అని బిగ్ షాపర్లోంచి విస్తళ్ళు తీసింది.

''వద్దే. తాంబూలం అందుకో''

''ష్ అల్లరి చెయ్యకు'' అని విస్తట్లో అన్నం పెట్టి కూరవేసి భోజనం పెట్టింది. కటిక పెసరపప్పు పచ్చడి వేస్తూ ''ఈ రెండూ కాంబినేషన్‌రా! ఇవి ఇలా వండకపోతే మీ తాత ఇష్టపడరు'' అని భోజనం పెట్టి అప్పుడు ఆకులు, వక్కలూ అందించింది.

ఇదంతా దూరం నుండి ఎవరో వీడియో తీస్తుంటుంటే కళ్యాణ్ దృష్టిలో పడ్డంతో వాళ్ళూ దగ్గరకొచ్చారు. రాములమ్మ ఆకులకు ఈనెలు తీసి, సున్నం రాసి- వక్క ముక్కలు చేసి చిలకలు చుట్టి తన నోట్లో పెట్టుకొని నమిలి పరశురామయ్య నోటికందించింది.

అప్పుడు చూసింది చుట్టుపక్కలు. ''మీరెవరు?'' అంది.

''మామ్మగారూ! ఏంటి లవర్స్ పార్క్‌కొచ్చారు?''

''మేం నిత్య ప్రేమికులమర్రా''

''ఎక్కణ్ణుంచి వచ్చారు?''

జవాబు చెప్పారు.

''మరి కేరేజ్ హోటల్నుంచా?''

''ఆయనకు హోటలు భోజనం పడదు. నేనే వండి తెచ్చాను''

''మరి వంట ఎక్కడొండారు?''

ఓ గదిని వారం రోజులకు అద్దెకు తీసుకున్నట్లు ఆమె అన్ని వివరాలూ చెప్పింది. వాళ్ళు చాలా ప్రశ్నలడిగారు. అడిగి ఏదో నోటిముందు పెడితే ''ఇదేంట్రా?''

''ఇది మైకు''

''మీరెవరు?''

''మేం టీవీ వాళ్ళం. మీ గురించి కుర్రాళ్ళు చెప్పుకుంటుంటే ఇంటర్వ్యూ చెయ్యటానికొచ్చాం'' అని వాళ్ళు చాలా విషయాలు అడిగి తెలుసుకున్నారు.

''చివరిగా ఓ ప్రశ్నండి మీకు జీవితంలో ఎలాంటి పొరపొచ్చాలూ రాలేదాండీ?'' అన్నారు.

''మంచి ప్రశ్నే వేసారు. జీవితం అన్నాక అవి రాకుండా ఉంటాయా? తాంబూలం వేసుకుంటున్నాం. ఈనెలు తీసి పారెయ్యడంలా? వగరుగా ఉన్నా వక్క వేసేస్తున్నామా? నోరు పొక్కిపోతుందని సున్నం రాసుకోడం మానేస్తున్నామా? తగు మాత్రం సున్నం రాసుకోటం లేదూ? ఇన్నీ కలిస్తే ఏమవుతోంది? నోరు ఎర్రగా పండటం లేదూ? జీవితం కూడా అంతేకాని వాటిని, అక్కర్లేని వాటిని పక్కన పడేస్తూ పోతే జీవితం కూడా పండుతుంది'' అన్నాడు పరశురామయ్య.

''బాగుందండీ! చాలా బాగా చెప్పారు'' అనేసి-

''మరి ఈనాటి యువతకు మీరేమైనా సందేశం ఇవ్వగలరా?''

''ఈ కాలం కుర్రాళ్ళు అయితే పెళ్ళికి తొందరపడి జీవితాన్ని ప్రేమ మైకంలో కాల్చుకుంటున్నారు. మరి కొంతమంది ఇంకా చదువు కోవాలనో, ఇంకా ఏదో సాధించాలనో- పెళ్ళి మీద అంత శ్రద్ధ లేకుండా ఇంకా సంపాదించాలీ, అవి కావాలీ, ఇది కావాలీ అని అనుభవించాల్సిన జీవితాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. అలా కాకుండా పెళ్ళి నూరేళ్ళపంట అని అర్థం చేసుకుని జీవించటం మంచిది'' అన్నాడు పరశురామయ్య కళ్యాణ్‌ని చూస్తూ.

''థాంక్సండి'' అని వాళ్ళెళ్ళారు.

ఎన్నడూ లేనిది రాములమ్మ కళ్ళు తుడుచుకోవటం చూసిన కళ్యాణ్ ''అమ్మమ్మా! ఏడుస్తున్నావా? రేపే ఇంటికెళ్దాం. ఏడ్వకు వెళ్ళగానే నీకో 'శుభవార్త' చెప్తా. మంజులతో వచ్చి'' అన్నాడు ఆమెను దగ్గరకు తీసుకుని.

అంతే! వాళ్ళ కళ్ళనిండా నీళ్ళు!

తాతయ్యా, అమ్మమ్మా మనవడి చుట్టూ గంతులేస్తూ నాట్యం చేసారు. ''మా హనీమూన్ ఫలించిందోచ్!'' అనుకుంటూ.

★

